తాజా వార్తలకు, ప్రత్యేక శీర్షికలకు, వైవిధ్యంగల వ్యాసాలకు

ఆంధ్రపత్రిక దినపత్రిక చదవండి.

పుస్తక ప్రియులకు క్వాలిటీవారి

నవలా కిరీటాలు!

మీరెంతో కాలంగా ఎదురు చూస్తున్న

ఆంధ్రుల ఆరాధ్య రచయిత్రి

యద్దనపూడి సులోచనారాణి సరికొత్త నవలలు

కీర్తి కిరీటాలు రు. 12-50 పొద్దు రు. 10-00

ప్రేమలేఖలు రు. 12-00

కావిలిపాటి విజయలక్ష్మి నవలలు :

చక్రపాణి రు 9–00 గెలుపు రు. 6–00 తృప్తి రు. 7–00

గోవిందరాజు సీతాదేవి నవలలు :

సన్మానం రు. 6–00 రాతయ్యా గర్ల్ ఫ్రెండ్ రు. 7–50

కప్పగంతుల మల్లిఖార్జునరావు నవల :

పొగ మేడలు రు. 6–00

ప్రతి ఇంటా, ముఖ్యంగా ప్రతి నూతన దంపతులు, ఇంకా ప్రతీ స్త్రీ తన ఆభరణములుగా ఉంచుకోవలసిన పుస్తకాలు.

మాలతీ చందూర్ రచనలు :

వంటలు—పిండివంటలు రు. 16–00 అందాలు—అలంకారాలు రు. 6–00

మహిళలకు మధురజీవనం రు. 5–00

యం. జయలక్ష్మి రచన :

వంటలు—వార్పులు (మాంసాహార, శాకాహార వంటలు) రు. 6–00

పై పుస్తకములు మీ దగ్గరలో వున్న బుక్ షాపులో అడగండి. లేదా మాకు వ్రాయండి. మూడు పుస్తకాలకు ఒకేసారి -M.O. చేసిన పోస్టు ఖర్చులు ఉచితం. V.P.P. పద్ధతి లేదు.

క్వాలిటీ పబ్లిషర్సు

రామమందిరం వీధి • విజయవాడ 2

"ష్ఠీజ్! యింకొక్కమాట అన్నా నామీద ఒట్టే!" వెంకట్రావుగారు లేచి పెట్టుకున్న కోపంతో, అజ్ఞాపిస్తున్నట్లుగా అన్నారు.

ఆయన కెందుకో మనసులో చెప్పలేని భయంగా వుంది.

ఒక్క క్షణం మాట్లాడవద్దంటే రాజారావుగారు వినటంలేదు. ఆయన ఒక్కోమాట ఎంతో సహజంగా మాట్లాడినా, అది వెంకట్రావుగారి గుండెల్లో నాడి శకలంలా నాటుకుంటోంది! గతాన్ని తిరగదోడ, పశ్చాత్తాపమో పరితాపమో తెలియని భావ తరంగాల్ని సుళ్ళు తిప్పుతోంది!

స్నేహితుడి మనసులో చెలరేగే భావాలు, మొహంలో చదివినట్లుగా, రాజారావుగారి పెదవులు శుష్కహాసం చేసాయి!

"ఏరా వెంకూ! నామాట అబద్ధం అంటావా ?" అంటూ సూటిగా చూస్తూ అడిగారు.

సమాధానం చెప్పలేనట్టు మొహం పక్కకి తిప్పుకొన్నారు వెంకట్రావుగారు.

నీలం బెడ్‌లైట్ కాంతి ఆ గది అంతా పరుచుకుని, డిమ్ముగా వెలుగుతోంది! మంచానికి నాలుగడుగుల దూరంలో, నేలమీద కొంగు పరుచుకుని, తల క్రింద ఓ చేతిని ఒత్తుగా వుంచుకుని, మరో చేతిని తన గుండెల్లో అమాయకంగా ఒదిగిపోయి ఆదమరచి నిదపోతున్న పదమూడేళ్ళ పద్మని చుట్టేసి. మగతగా పడుకొని వుంది

ఆవిడకి కొద్ది దూరంలో, చాప మీద వరసగా లలిత, శారద, శ్యామ... నిద పోతున్నారు. పక్కగా మడత కుర్చీలో రాజారావుగారి పెద్దల్లుడు సుందరం, నిద్రతో జోగుతున్నాడు. రెండో అల్లుడు సిగిరెట్ల కోసం బయటి వెళ్ళాడు.

అప్రయత్నంగానే గాఢంగా నిట్టూర్చారు వెంకట్రావుగారు! వాళ్ళెవ్వరూ గుండెల మీద చేయి వేసుకుని నిశ్చింతగా నిద్రపోవటం లేదని ఆయనకి తెలుసు! ఏక్షణం ఎలా పరిణమిస్తుందో అన్న భయాందోళనలు, మూసిన వాళ్ళ కనురెప్పల ఎదురులో స్పష్టమవుతున్నాయి!

జీవితంలో వూహించని సంఘటనలు ఎంత చిత్రంగా జరిగిపోతాయి!

అసలు నిన్న వుదయం కేంపు నుంచి వస్తూనే. ఆఫీసు రూంలో వున్న టెలిగ్రాం చూసి, తన కళ్ళని తానే నమ్మలేక పోయాడు

# ఏది స్నేహధర్మం?



సింగంపల్లి సూర్యకుమారి

'రాజారావు సీరియస్ ... స్టార్ట్ యిమీడి యట్లీ' అని వుంది.

'అది పదిహేనేళ్ళ తర్వాత వాడినుంచి వచ్చిన ఆహ్వానం అన్న ఆనందం.. ఆవార్తతో ఆవిరి అయిపోయింది! కాముడితో ఎలా చెప్పాలో అర్థం కాలేదు ! అయినా చెప్పక తప్పలేదు !

ఆ వార్త వింటూనే అది నిసత్తువగా, కుప్పలా కూలిపోయింది!

ఆ తర్వాత "మీరే దీని కంతా కారణం?" అంటూ తనని ఏడుస్తూనే సాధింపు మొదలు పెట్టింది. అప్పటికి దానితో వాదన పెట్టుకునే ఓపికగానీ, కోపంగానీ తనకి లేవు. బ్రతిమలాడి, బలవంత పెట్టి... చివరికి యిక్కడికి ప్రయాణం చేయించాడు.

తీరా హైద్రాబాద్ వచ్చాక ... యిక్కడి పరిస్థితి, వీడి మాటల ధోరణి చూస్తే... ఒహో...' వెంకట్రావుగారు బాధగా రెండు చేతుల్లో తల దూర్చి, పిచ్చిగా జుట్టు పీక్కున్నారు.

'పదిహేనేళ్ళ క్రితం తనవల్ల జరిగిన చిన్న పొరపాటు యింత దారుణంగా ఉంటుందని ఏన్నడూ వూహించలేదు ఆయన.

రెండు నిమిషాలుగా స్నేహితుడి ముఖ భావాలు గమనిస్తున్న రాజారావుగారు, ఆప్యాయంగా ఆయన చేతిని అందుకుంటూ...

"దేనికిరా యింతగా బాధ పడతావు ? ఈ క్షణం నా కెంత నిశ్చింతగా, హాయిగా వుందో తెలుసా?" అన్నారు.

వెంకట్రావుగారు మాట్లాడలేదు.

"ఒరేయ్ వెంకూ! నీకు గుర్తు వుందా? చిన్నతనమంతా ఏంత హాయిగా, నిష్కపటంగా, నిరాటంకంగా కాల ప్రవాహంలో కొట్టుకు పోయింది !"

'నిష్కపటంగా' అన్న మాట, వెంకట్రావుగారి వెన్నుమీద కొరడాతో చరిచినట్టయింది! ఒక్క క్షణం ఆయన మొహం వివర్ణమయి పోయింది!

'నిజమే. ఆ రోజులు ఏంత వుల్లాసంగా, నిష్కపటంగా దొర్లిపోయాయి ! ఆ పసితనంలోని ఆత్మీయత, స్వచ్ఛత, తను స్నేహాన్ని ఏంత వరకు తెచ్చాయంటే... 'స్వంత వ్యాపారం!' అనే తండ్రి పట్టుదలతో తమ కుటుంబం బస్తీ తరలి వెళ్ళిపోతే, తల్లిదండ్రుల దగ్గర వాడు అలకలు, వుపవాసాలు సాగించి మేనమామ దగ్గర చదువుకుంటాననే సాకుతో తనకి అతి చేరువగా, బస్తీకి వచ్చేలా చేసాయి !'

ఏందుకో ఆ పసితనపు స్మృతులు, అనుభూతులు వెంకట్రావుగారి నరనరాన్నీ విచిత్రంగా స్పందింప చేసాయి!

వున్నట్టుండి, ఆయన మనసు హఠాత్తుగా మెత్తగా గతంలోకి జారిపోయింది!

ఆనాటి ఆ స్నేహం అలాగే యస్సల్సీ వరకు నిరాటంకంగా సాగిపోయింది. ఆతర్వాత కొన్ని ఆర్థిక పరిస్థితులు ఆ యిద్దర్నీ వేరు చేశాయి !

కాలేజీ చదువుల కోసం తప్పనిసరిగా రాజారావు విశాఖ వెళ్ళిపోతే, తండ్రి వ్యాపారం కుంటుపడి, కుటుంబం జరుగుబాటు కోసం వెంకట్రావు ఓ కంపెనీలో క్లర్క్ వుద్యోగం సంపాదించుకోవలసివచ్చింది.

స్నేహితుడు పక్కన లేనందువల్లనో

ఏమో; రాజారావు చదువు తర్నెల్లకన్నా ఎక్కువ రోజులు సాగలేదు!

ఆ తర్వాత తండ్రి, మేనమామల సలహాతో సహకారంతో. విజయవాడలో ఓకొత్త పత్రిక ప్రారంభించాడు అతను. ఐదేళ్ళలోనే వూహించనివిధంగా, పత్రిక స్టాండర్డ్ పెరిగింది.

ఈ ఐదేళ్ళలో ఒక్కసారి కూడా స్నేహితులిద్దరూ కలుసుకొనే అవకాశంగానీ, వుత్తరాలు రాసుకునే తీరికగానీ కలగలేదు.

తండ్రి చనిపోయి కుటుంబ బాధ్యతలు మీదపడి వెంకట్రావు సతమతమయితే, నలుగురి మధ్య ఓ గుర్తింపుతో ... పేరు పలుకుబడితో, క్షణం తీరిక దొరకక, రాజారావు వుక్కిరి బిక్కిరి అయిపోయేవాడు.

కనీసం ఒకరి పెళ్ళికి మరొకరు వెళ్ళే వ్యవధి కూడా యిద్దరికీలేకపోయింది.

తండ్రి చనిపోయిన తర్వాత వెంకట్రావు జీవితం మరీ యంత్రంలా తయారయింది. వారంలో నాలుగు రోజులు అనారోగ్యంతో బాధపడే తల్లి... పాలుకారే పచ్చని వయసులో వసివాడి పోతున్న యిద్దరు పిల్లలు... ఆ సంసార రథాన్ని గుట్టుగా లాగటానికి తాపత్రయపడే భార్య... యిన్ని ఆర్థిక అవసరాల్ని ఆదుకోలేకపోతున్న తన జీతం...

ఒక్కోసారి జీవితం అంటే ఏమిటి? అన్న ప్రశ్నతోపాటు, భవిష్యత్ మీద చెప్పలేని నిరాశ నిస్పృహలు కలుగుతున్నాయి అతనికి.

అటువంటి సమయంలోనే ఓ పత్రిక ఏజెంట్ని కలుసుకోవటానికి, అవూరు వచ్చారు రాజారావు. స్నేహితుడి పరిస్థితి చూడగానే అతని హృదయం బాధతో విలవిల్లాడిపోయింది.

"ఏరా వెంకూ! నేనంటూ ఒకడిని వున్నానని మరిచి పోయావా?" అంటూ కన్నీళ్ళతో విష్ఫారంగా. ఆవేదనగా అడిగాడు.

వెంకట్రావు కంగారు పడిపోయాడు.

"ఛ...ఛ అలా మరిచిపోతే మనస్నేహానికి అర్థమే లేదురా రాజా!" అన్నాడు బాధగా.

"అయితే చెప్పు యిన్ని అవస్థలు పడుతూ నాకెందుకు వుత్తరం రాయలేదు?"

"ఎలా రాయమంటావు? రెండు మూడేళ్ళుగా నీక్షేమసమాచారాలు కనుక్కోలేని వాణ్ణి, ఈ కష్టాల్లో వున్నానని రాయమంటావా? వూహుఁ... నామనసు అంగీకరించదు!..."

"చాల్లే! నీ వెధవ అభిమానాలూ నువ్వూ!" అంటూ స్నేహితుణ్ణి మెత్తమెత్తగా మందలించాడు రాజారావు!

కామేశ్వరి ఆ యిద్దరి స్నేహానికి ముగ్ధురాలయింది! 'చెల్లెమ్మా' అని రాజారావు నోరారా ఆప్యాయంగా పిలుస్తుంటే పొంగిపోయింది! వున్నంతలోనే అతనికి మర్యాద చేసింది.

రాజారావు 'అర్జెంటు పని వుందంటూ,' ఆపూటే విజయవాడ వెళ్ళిపోయాడు. వెళ్ళే ముందు...

"ఒరేయ్! యిప్పటికైనా నీ పిచ్చి అనుమానాలు కట్టి పెట్టి వుత్తరాలు వ్రాయి! చెల్లెమ్మా! నువ్వు అయినాసరే!...యిక్కడి పరిస్థితులు ఎలాంటివైనా, అభిమానపడకు. నాకు నిస్సంకోచంగా వ్రాయి!" అంటూ, తను అక్కడికి వెళ్ళగానే, వెంకట్రావుకి యింతకన్నా మంచి వుద్యోగం వచ్చే ప్రయత్నం చేస్తానని ధైర్యం చెప్పి, వెళ్ళిపోయాడు.

కానీ, ఈ లోపలె అనుకోని ఓ సంఘటన జరిగిపోయింది!

వెంకట్రావుకి పెళ్ళికావలసిన ఓ చెల్లెలు అనురాధ వుంది. అప్పుడప్పుడు వెంకట్రావుతో యింటికి వచ్చే అతని కో క్లర్క్ గోపాలం, అనురాధ ప్రేమించుకున్నారు. అన్నగారు తనకి సంబంధాలు చూడటం మొదలు పెట్టేసరికి ఈ వ్యవహార అంతా ఒదినగారికి చెప్పేసింది ఆమె. ఆవిడద్వారా అది అన్నవరకు వెళుతుందని అనురాధకి తెలుసు.

మూడేళ్ళుగా కలిసి పనిచేస్తూ, గోపాలం మంచి చెడ్డలన్నీ క్షుణ్ణంగా అర్థం చేసుకున్న వెంకట్రావు, ఈ పెళ్ళికి అభ్యంతరం చెప్పలేదు. గోపాలంతో ముఖాముఖి మాట్లాడి, అతని యిష్టం తెలుసుకున్నాడు. ఆ తర్వాత, పల్లెటూరు వెళ్ళి అతని తల్లితండ్రులతో మాట్లాడి, వాళ్ళ సమ్మతి తీసుకుని ముహూర్తం కూడా నిశ్చయం చేసుకువచ్చాడు.

అయితే...అనురాధ దురదృష్టంకొద్దీ, ఓ రోజు ఆఫీసునుంచి వస్తున్న గోపాలానికి, లారీ యాక్సిడెంట్ జరిగి, అక్కడి కక్కడే మరణించాడు.

ఈ సంఘటన అనురాధమీదకన్నా ఎక్కువగా, వెంకట్రావు జీవితంమీద, మనసుమీద, గట్టి దెబ్బతీసాయి!

'అనురాధ దురదృష్ట జాతకురాలు!' అన్న ముద్రతోపాటు 'పెళ్ళి నిశ్చయం కావటానికి ముందే, ఆమెకి గోపాలంతో అక్రమ సంబంధం వుందన్న' అపనిందలు బయలుదేరాయి!

దెబ్బమీద దెబ్బఅన్నట్టు..ఆసమయంలోనే

**పదివేల గర్భస్రావాలు చేసిన నకిలీ డాక్టరు**

డాక్టరునని చెప్పి అక్రమంగా గర్భస్రావాలు చేస్తున్న ఒక 40 ఏళ్ళ వ్యక్తిని పోలీసులు మద్రాసులో యిటీవల అరెస్టు చేశారు.

ఈ నకిలీ డాక్టరు పేరు సుబ్రహ్మణ్యం. పశుసంవర్ధకశాఖలో పూర్వం పశువుల ఇన్స్పెక్టరుగా వుండేవాడట. అతను ఇటువంటి అపరేషన్లు 10 వేల వరకు చేసినట్టు ఒప్పుకున్నాడు. 12 ఏళ్ళ నుంచి ఈ ప్రాక్టీసులో వున్నాడు.

59 రోజుల నుంచి తొమ్మిది

# ఏది స్నేహధర్మం ?

వెంకట్రావు తల్లి కూడా మరణించింది. యిటు తల్లి మరణం అటు చెల్లెలి దురదృష్టం. వెంకట్రావుని పిచ్చివాణ్ణి చేసాయి!

ఆఫీసు, యిల్లు తప్ప బయట ప్రపంచానికి మొహం చూపించటం పూర్తిగా మానుకున్నాడు. ఒక్కోసారి బయటకి వెళితే అర్ధరాత్రి వరకు యిల్లు చేరేవాడుకాదు. మానసికంగా క్రుంగిపోతున్న అతణ్ణి చూసి అనురాధ, కామేశ్వరి భయపడిపోయారు.

ఎంత ప్రయత్నించినా భర్తని కంటికి రెప్పలా కాపాడుకోవటం అసాధ్యమేమో అనిపించింది కామేశ్వరికి. వెంటనే పరిస్థితులన్నీ వివరిస్తూ... 'మీ స్నేహితుణ్ణి రక్షించుకునే బాధ్యత మీదే;' అంటూ రాజారావుకి వుత్తరం రాసింది.

మూడోరోజుకల్లా అతను వచ్చేశాడు.

స్నేహితుణ్ణి చూడగానే...విన్నాళ్ళుగానో గుండెల్లో గూడుకట్టుకుపోయిన ఆవేదన, ఆరాటం, వెంకట్రావుని వివశుణ్ణి చేసాయి!

"ఒరేయ్ రాజా! ఈ ప్రపంచంమీద నాలాంటి దురదృష్టవంతుడు మరొకడు లేడురా!" అంటూ స్నేహితుడి చేతుల్లో మొహం దాచుకుని పసిపిల్లవాడిలా ఏడ్చాడు.

అతణ్ణి ఓదార్చటం కష్టమే అయింది రాజారావుకి.

ఆ చేదు జ్ఞాపకాల మధ్య, నిందల మధ్య స్నేహితుణ్ణి వుంచటం మంచిది కాదనిపించింది అతనికి. ఓ విధంగా బలవంత పెట్టి

మాసాల వయసు కల పసికందుల మృత దేహాలను అతని వద్దనున్న 119 సీసాలలో భద్రపరిచాడు. తన శక్తిని ప్రజలకు చాటి చెప్పడం కోసం ఈ సీసాలు జాగ్రత్త చేశాడట!

తొమ్మిది మాసాల వయసు కల మృత శిశువు కళేబరాన్ని పోలీసులు భూస్థాపితం చేశారు

ఈ నకిలీ డాక్టరు ఆపరేషన్ వల్ల కాకుండా ఒకరకమైన రసాయనిక ద్రవం ద్వారా భ్రూణహత్యలు చేస్తూ వుండేవాడని కమీషనర్ తెలియ జేశారు.

ఈ రసాయనిక ద్రవం నమూనా లను పరీక్ష కోసం పంపించారు. సుబ్రహ్మణ్యాన్నిరిమాండులో వుంచారు.

---

నట్టుగా ఒప్పించి వెంకట్రావు కుటుంబాన్ని తనతోపాటు విజయవాడ తీసుకెళ్ళిపోయాడు.

అక్కడే తనకి తెలిసిన ఓ కంపెనీలో, వెంకట్రావు ఇష్టం మీద, మంచి ఉద్యోగం యిప్పించాడు. అంతే కాకుండా అనురాధ మనసు పూర్తిగా వైరాగ్యంలో పడకముందే ఆమెకి పెళ్ళి చేసేయటం మంచిదని కూడా అతణ్ణి హెచ్చరించాడు. వెంకట్రావు దానికి అవును అనిగానీ, కాదు అనిగానీ అనలేదు!

ఆ బాధ్యత కూడా తనే స్వీకరించిన రాజారావు ఓ రోజు...

"ఒరేయ్ వెంకూ! మా పత్రికాఫీసులోనే ఓ కుర్రాడు వున్నాడు. చాలా బుద్ధిమంతుడు కానీ చిన్న చిక్కు. అతనిది మీ కులం కాదు" అని చెప్పాడు.

"కులం గోత్రం" అని చాదస్తపడే అమ్మ నాన్న లేరు కదరా!" అన్నాడు వెంకట్రావు బాధగా.

"ఆల్‌రైట్! నీకు అభ్యంతరం లేదన్న మాటేగా! పోతే అతనికి విశాఖలో మంచి వుద్యోగం వచ్చింది! పది పదిహేను రోజుల్లో వెళ్ళిపోతున్నాడు. ఈ లోపలే పెళ్ళి చేసేయటం మంచిది!" అన్నాడు.

"మరి కట్న కానుకలు...లాంఛనాలు..." వెంకట్రావు ఆదుర్దాగా ఏదో చెప్పబోయాడు.

"ఏడిశావ్! కట్నకానుకలిచ్చి పీడిస్తే యిక నేను సంబంధం తీసుకు రావటంలో అర్థం ఏముందిరా?" అంటూ స్నేహితుణ్ణి గట్టిగా కసురుకున్నాడు.

వెంకట్రావుకి కృతజ్ఞతతో, సంతోషంతో నోట మాట రాలేదు!

"రాజా!" అంటూ కన్నీళ్ళ మధ్య ఆప్యాయంగా అతని చేతులు అందుకుని, కళ్ళ కద్దుకున్నాడు.

అతి ప్రయత్నం మీద అనురాధని ఒప్పించి పెళ్ళిచేసి పంపేశారు!

మరో పదేళ్ళు కాలచక్రం క్రింద నలిగి పోయాయి!

ఆ పదేళ్ళ కాలంలో...ఎన్నో మార్పులు మరెన్నో సంఘటనలు చిత్రంగా జరిగి పోయాయి!

*　　　*　　　*

"ఒరేయ్ వెంకూ!"

ఎక్కడో నూతిలోంచి పిలిచినట్లు విని పించేసరికి, ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు వెంకట్రావుగారు.

ఎంతసేపటి నుంచి పిలుస్తున్నారోగానీ, బాధను అణచి పెట్టటానికి ప్రయత్నిస్తు న్నట్టు, ఓ చేత్తో మంచం పట్టెని గట్టిగా పట్టుకుని, మరో చేత్తో గుండెలు రాసు కుంటూ మెలికలు తిరిగి పోతున్నారు రాజా రావుగారు.

"రాజా!" అంటూ ఒక్క వుదుటున మంచం మీదకు వంగి ఆదుర్దాగా పిలిచారు వెంకట్రావుగారు.

రాజారావుగారు బాధవల్ల మాట్లాడలేక పోతున్నారు. మంచినీళ్ళు కావాలన్నట్టు చేత్తో సంజ్ఞ చేసారు! గ్లాసులోకి నీళ్ళు వంచి తెచ్చి స్నేహితుడిచేత తాగించారు ఆయన. అయినా రాజారావుగారి పరిస్థితి మెరుగుపడలేదు. అదిరే గుండెతో వెంక ట్రామయ్యగారు, ఆయన పెద్దల్లుణ్ణి తట్టి లేపి...

"బాబూసుందరం! వాడికి మళ్ళీగుండెల్లో నొప్పివస్తోంది!" అనిచెప్పారు.

"అలాగా! యిప్పుడే డాక్టర్ని తీసుకొస్తా నండీ!" అంటూ చెప్పులైనా వేసుకోకుండా గబగబా బయటకి పరుగు తీసాడుఅతను.

క్షణం క్రితం భర్తగ్గానుతీసిన చప్పుడుకే కామేశ్వరమ్మకి మెలుకువ వచ్చింది. రాజా రావుగారి పరిస్థితి చూస్తుంటే ఆవిడ మనసు ఎంత ఆందోళన పడుతుందో...తల్లిలేని ఆ నలుగురు ఆడపిల్లలు... ముఖ్యంగా పసితనం పీడని పద్మని చూస్తుంటే అంతకు రెట్టింపు ఆర్ద్రతతో చలించి పోతోంది!

ఆర్థిక పరిస్థితుల ఒడుదుడుకుల నుంచి, అపవాదుల సుడిగుండాలనుంచి, సురక్షితంగా ఓ దరి చేర్చి, తన పసుపు కుంకుమ కాపాడి, భర్తకి ఆఫీసరుగా, నలుగురిలో ఓ ప్రత్యేకమైన హోదాను ఆయన కలిగించాడన్న నిజం, కృతజ్ఞత యిప్పటికీ ఆవిడ గుండెల్లో గూడు కట్టుకుని వున్నాయి.

అసలు, స్నేహితుడంటే ప్రాణం కన్నా ఎక్కువగా భావించే భర్త, ఆనాడు ఎందుకలా సంకుచితంగా ప్రవర్తించారో ఈనాటికీఆమె వూహకందని సమస్యగా మిగిలిపోయింది!

పదినిమిషాల్లోనే డాక్టర్‌తో తిరిగి వచ్చాడు సుందరం!

ఆయన వస్తూనే రెండు యింజక్షన్స్ చేశాడు రాజారావుగారికి. స్నేహితుణ్ణి టెస్ట్ చేస్తూ, పరోక్షంగా తన అభిప్రాయం వెల్లడి చేస్తున్న డాక్టరుగారి పెదవి విరుపు, ముడిచిన కనుబొమలు చూసి, వెంకట్రావుగారి హృదయం నీరుఐపోయింది! అయినా ఏమూలో ఉన్న వెర్రిఆశ లాంటిది...ఆయన్ని డాక్టర్ వెనుకే, గుమ్మం వరకువెళ్ళేలా చేసింది!

"అయామ్‌సారీ! ఈరాత్రి గడిస్తేగానీ ఏవిషయం చెప్పలేను. కానీ. ఓ మాట. ఆయన ఎక్కువగా వుద్రేకపడకుండా మాత్రం జాగ్రత్తగా చూడండి!" అని హెచ్చరించి వెళ్ళిపోయాడు డాక్టరు.

తిరిగి వచ్చి నిసత్తువగా కుర్చీలో కూర్చుండి పోయారు వెంకట్రావుగారు. ఆయన కళ్ళు... మంచం మీద, అచేతనంగా పడివున్న స్నేహితుడి మీదనిర్నిమేషంగా నిలిచి పోయాయి!

చిక్కిపోయిన దవడలు, లోతుకుపోయిన కళ్ళు, పదేళ్ళనుంచి ఆ మంచంలోనే తీసు కుంటున్నట్టుగా... బక్క చిక్కిన బడుగు దేహంలావున్న రాజారావుగార్ని చూస్తుంటే... పదిహేనేళ్ళ క్రితం. పుష్టిగా, అందంగా, ఆరోగ్యంగా వుండే తన రాజాయేనా! అన్న అనుమానం, ఆవేదన కలుగుతున్నాయి ఆయనకి.

చాలాసేపటి తర్వాత స్నేహితుడి పెద వులు కదలడం చూసి...

"రాజా! దాహంగా వుందా? మంచినీళ్ళి ఇవ్వనా?" అని అడిగారు.

ఆయన వద్దన్నట్లు తల వూపి, స్నేహి తుడి చేతిని తన చేతిలోకి తీసుకున్నారు!

"ఒరేయ్ వెంకూ! నీతో ఎన్నెన్నో...

మాట్లాడాలని వుందిరా!'' అన్నారు హీన స్వరంతో ఆయాసపడుతూ.

''వద్దు! వద్దు!'' వెంకట్రావుగారు కంగారుగా వారించారు.

''అసలు మాట్లాడ కూడదని డాక్టరు చెప్పాడు! ఈ ఒక్క రాత్రికి కళ్ళు మూసుకుని విశ్రాంతిగా పడుకోరా!'' అన్నారు అర్థింపుగా.

''ఇక నాకు ఒకటే విశ్రాంతి శాశ్వత...''

వెంకట్రావుగారు చప్పున చేయి చాచి ఆయన నోరు మూసేశారు.

'మళ్ళీ అదే మాటా? ... అలా అంటే నామీద ఒట్టే అన్నా వినవేం?'' అన్నారు తెచ్చి పెట్టుకున్న విసుగుతో.

రాజారావుగారు నీ డుగా నవ్వి మళ్ళీ ఏదో చెప్పబోయారు! కానీ, ఆయన వినిపించుకోలేదు. తన చేతిని విసురుగా లాక్కుని లేచి నిలబడ్డారు! యింకొక్క క్షణం అక్కడవుంటే, రాజారావు మాట్లాడటం, ఆ వెంటనే గ ంగాని సంఘటనల వత్తిడికి వుద్రేకప టం, తిరిగి నొప్పి అధికం కావటం ఖాయం.

# ఏది స్నేహధర్మం ?

అందుకే ఆయన పిలుపు వినిపించుకోనట్టే పక్కగదిలోకి వెళ్ళిపోయారు వెంకట్రావుగారు.

ఒకో్క్కక్షణం ఆయన గుండెలమీద చెప్పలేని బరువును మోపి, నిర్లక్ష్యంగా గడిచిపోతోంది! తను వుదయం ఆ యింట్లో అడుగు పెట్టగానే ఎదురయిన సంఘటన, మరోసారి ఆయన కళ్ళముందు కదిలింది!

''ఒరేయ్ వెంకూ! యితను నా పెద్దల్లుడు సుందరం! అసిస్టెంట్ యింజనీర్‌గా యిక్కడే పని చేస్తున్నాడు. అతను రెండో అల్లుడు రమేష్! లాయర్ ప్రాక్టీస్ మొదలెట్టాడు. మూడో అల్లుడు డాక్టర్!... ఫారిన్‌లో వున్నాడు. రెండు మూడు నెలల్లో రిసెర్చి పూర్తిచేసివస్తాడు'' అంటూ అంత బాధలోనూ, గర్వంగా పరిచయం చేస్తుంటే మొదట విస్తుపోయాడు తను.

అటువంటి అల్లుళ్ళని తీసుకురావటానికి వాడు శారీరకంగా, మానసికంగా, ఎన్ని కష్టాల్ని తట్టుకున్నాడో గ్రహించటానికి తనకి ఎంతోసేపు పట్టలేదు! పైగా వేలు కుమ్మరించి కొనుక్కున్న ఖరీదైన అల్లుళ్ళని ప్రత్యేకించి వాడు గర్వంగా పరిచయం చేయటానికిగల కారణం కూడా తనకి తెలుసు!

సరిగ్గా పదిహేనేళ్ళ క్రితం... సర్వం కోల్పోయిమామూలుమనిషిగా, తన స్నేహంతో వూపిరి పోసుకుని తన దగ్గరికి చేరినవాడితో, కావాలని వాదన పెట్టుకుంటూ...


''డబ్బు విలువగానీ జీవితం విలువగానీ నీకు బొత్తిగా తెలియవురా! నువ్వు యింకా భ్రమలోనే వున్నావు! ఒరేయ్! నీకు వున్నది ముగ్గురు ఆడపిల్లలుగానీ మూడు రత్నాలు కాదు. బీరువాలో వుంచి మురిసిపోవటానికి'' అని వ్యంగ్యంగా అన్న తన మాటలకి, రోషంతో తల ఎగరేసి...

''ఈనాడు నాకేం లేదనేగా ఈ ఎత్తిపొడుపు! ఒరేయ్! ముగ్గురు ఆడపిల్లలంటే మట్టిలో విసిరేసే మూడు రాళ్ళు అనుకుంటున్నావు కదూ? కాదురా! సాన పెట్టి వాటి మెరుపేమిటో, వాటి స్థానం ఎక్కడో




Shilpi SC 3A/76 tel




కూడా నిరూపిస్తాను!'' అంటూ భార్యా బిడ్డల్ని తీసుకుని వెళ్ళిపోయాడు.

ఆ ప్రతిజ్ఞ నిలుపుకున్న శక్తే, ఈనాడు వాడి కళ్ళలో కదిలిన గర్వానికి ఆనందానికి ఆలంబన అయింది !

హఠాత్తుగా గదిలో అలికిడి వినిపించేసరికి కళ్ళు విప్పారు ఆయన! కామేశ్వరమ్మ ఎందుకో వచ్చి నిశ్శబ్దంగా తిరిగి వెళిపోతోంది.

''కాముడూ! ఆగు. యిలా నా దగ్గరగా వచ్చి కూర్చో! నాకేమిటో భయంగా వుంది!'' అన్నారు గబగబా కుర్చీలో లేచి కూర్చుంటూ!

అప్పటికే ఆయన మొహమంతా చెమట పట్టేసింది! పరిశీలనగా చూస్తే, ఆయన శరీరంలోని అణువణువు కంపిస్తోందని అర్థమవుతుంది. కానీ కామేశ్వరమ్మ యిదేమీ పట్టించుకున్నట్టు లేదు.

అప్పుడే, ఓ కొత్త మనిషిని చూస్తున్నట్టు, ఆవిడ భర్త వేపు అదోలా చూసింది!

''భయం దేనికండీ ! నిర్దాక్షిణ్యమైన సమాజపు విషచూపుల నుంచి రక్షించి, ఆఫీసరుగా మీకు ఓ ప్రత్యేక హోదాని కలిగించిన స్నేహితుణ్ణి, ఆనాడు మెడబెట్టి గెంటించినప్పుడు, చీత్కారం చేసినప్పుడు లేని పాపభీతి, ఈయన చావుకళ్ళారా చూడటంలో కలుగుతోందా?'' అంది

''కాముడూ !'' వెంకట్రావుగారు తెల్లబోయి చూసారు !

ఈ ముప్ఫయియేళ్ళ జీవితంలో, ఆవిడ అంత వ్యంగ్యంగా, ఎత్తిపొడుపుగా మాట్లాడటం ఆయన ఎరుగడు.

''అసలు, వెడి స్నేహితుల పంచన చేరమని వివరన్నారోగానీ, అంతకంటే హీనం మరోటి ఏదీలేదని నేను నొక్కి చెప్పగలను!'' అందిఆవిడ ఆవేశంగా.

అప్పటికే ఆవిడగుండెల్లోని వేదన, కన్నీటి రూపంలో బయటికి జారుతోంది! వెంకట్రావుగారు అవాక్కయినట్టు, స్తబ్ధుగా, భార్యను చూడటంతప్ప, పెదవి విప్పలేక పోయారు. ఆవిడ ఏడుస్తూనే ఏమేమిటో అంటోంది. చాలాసేపటి తర్వాత ఆయనలో చలనం కలిగినట్టయింది. లేచి మెల్లగా భార్య దగ్గరగా వెళ్ళి ఆర్తిగా కళ్ళు వత్తారు.

''పిచ్చిదానా! ఎందుకలా ఆవేశపడతావు! ఒక్కమాట చెప్పనా?... రాజా అష్టైశ్వర్యాలతో, కీర్తి ప్రతిష్ఠలతో తులతూగుతున్న రోజున, సంతోషించిన వాళ్ళలో మొట్టమొదటి వ్యక్తిని నేను. అలాగే అర్థంలేని ఆడంబరాలతో జీవితాన్ని చేతులారా నాశనం చేసుకుని, నడిరోడ్డుమీద నిలబడి నప్పుడు, హృదయం బద్దలయ్యేలా విలపించిన మొదటి వ్యక్తిని కూడా నేనే!... ముందు యిలారా!'' అంటూ భార్య చేయిపట్టి తీసుకొచ్చి, మరోకుర్చీలో కూర్చో పెట్టారు ఆయన.

''చూడు కాముడూ! రాజా మనస్తత్వం నీకన్నా నాకే బాగాతెలుసు. అవునా? పసితనం నుంచి మా మనసులు పాలు తేనెలా కలిసి పోయాయి! చిన్నప్పుడు ఎక్కువగా మునసబు గారి జామితోటలో చేరి, యిద్దరం లెగఆల్లరి చేసేవాళ్ళం. కడుపుకు పట్టినన్ని కాయలుతిని నిక్కరుజేబుల్లో, దోసిళ్ల నిండుగా కూడా కాయలు కోసి తీసుకు పోయేవాళ్ళం.

అప్పుడప్పుడు యింటికి వచ్చేదారిలో మాలపేటదగ్గర ఆగి, అనాథ పిల్లలకి తనుకోసిన కాయలన్నీ యిచ్చేసేవాడు రాజా! పైగా... అవి చాలకపోతే, బతిమలాడి, బెదిరించి నాదగ్గరివి కూడా తీసుకుని వాళ్ళందరికి పంచిపెట్టేవాడు యిదంతా ఎందుకు చెబుతున్నానో తెలుసా?'' అని ఒక్కక్షణం ఆగి భార్య కళ్ళలోకి చూసారు ఆయన.

ఆవిడ అయోమయంగా, తల అడ్డంగా వూపింది !

''ఆనాటి వాడి పసితనంలో, ఎంతో స్వచ్ఛత, అమాయకత, ఆ దీనులపట్ల ఆర్ద్రత వుండేవి. కానీ, క్రమంగా వాడు పెరిగేకొద్దీ, ఆ స్వచ్ఛత, అమాయకత అతిశయంగా, ఆ ఆర్ద్రత కొంత స్వార్థంగా, వాడిలో వేళ్ళు పాతుకుపోయాయి.

ప్రతిక స్టాండర్డ్ పెరిగి, నలుగురిలో ఓ గుర్తింపు ఏర్పడేసరికి, వాడి దుబారాకి అడ్డూ అదుపు లేకుండాపోయింది. అర్థంలేని ఆ ఖర్చులకి నేను ఎన్నోసార్లు మందలించేవాణ్ని. అయినా వాడు వినిపించుకునేవాడుకాదు !... పైగా...

'నీకు ప్రపంచం సంగతి బొత్తిగా తెలియదురా! యిప్పుడు లౌక్యంగా యింత ఖర్చు పెట్టానంటే, యింతకు రెట్టింపు సొమ్ముతో పాటు, నలుగురిలో గుర్తింపు, పేరు కూడా వస్తాయి!' అని నవ్వుతూ నా మాటల్ని కొట్టిపారేసేవాడు.

అలాగే, ధనపడి అంతా హారతి కర్పూరం చేసాడు. కానీ, వాడు కోరుకున్న కీర్తి ప్రతిష్ఠలు వాణ్ణి ఆదుకోలేదు. బావమరిది సంకుచితత్వానికి అభిమానపడి భార్యాబిడ్డలతో మన దగ్గరకి వచ్చేశాడు. వుద్యోగ ప్రయత్నం చేస్తానంటే వద్దన్నాడు వ్యాపారంతప్ప మరేం చేయలేనన్నాడు. ఆఫీసులో కొంత డబ్బుతెచ్చి యిచ్చాను. వ్యాపారం తెలిసిగానే మొదలు పెట్టాడు కానీ ఏం లాభం! వాడి స్వభావంలో మార్పేం రాలేదు.

దీర్ఘ వ్యాధులకు ఉత్తమమైన వైద్యం!



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, సూది ద్వారా కూడా వైద్యంచేయబడును.
వరిబీజము (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి.

డా॥ దేవర
మార్వాడి గడియ...
బ్రాంచి: 9-డి, టి.వి.కె. స్ట్రీట్ మద్రాస్-17.

72 స॥గా దేశ ఖ్యాతిగాంచిన

నారసింహ తైలము

అన్ని విధములైన బలహీనతలను పోగొట్టి పుష్టి, పటుత్వము, వీర్యవృద్ధి బలము కలిగించుటలో అత్యుత్తమమైనది. 1 డబ్బా ఖరీదు రు. 7–25 పోస్టేజి అదనము

పి. శి. ఏ. అండ్ కో.,

పెరిదేపి, (ప్రకాశంజిల్లా)
మద్రాసు ఆఫీసు : Dr.P. సుబ్బారాయుడు,
177, గోవిందప్పనాయక వీధి.
పెద్ద క్యాటలాగు, వైద్య సలహా ఉచితము ఏజన్సీలు యివ్వబడును.




లిబెన్‌సా
వాడండి

# ఏది స్నేహధర్మం ?

చిన్నప్పుడు చేతిలో జాంకాయలు లాక్కొని పంచిపెట్టినట్టే, ఎవరికో 'చందాలు...విరాళాలు' యివ్వాలంటూ నన్ను వందలు వందలు అడిగేవాడు. అప్పటికి వాడితోపాటు నేను కూడా బాధ్యతగల యిద్దరు బిడ్డల తండ్రిని.

అదీగాక...జీవితాంతం రాజా కుటుంబాన్ని పోషించినా, వాడి ఋణం ఈ జన్మలో తీరనిదని నాకు తెలుసు. అసలు అప్పటి నా వుద్యోగ స్థితినిబట్టి, భవిష్యత్తు మోసం చేయకుండా వుంటే, మన పిల్లలతోపాటు వాడి ముగ్గురు ఆడపిల్లలకి పెళ్ళి చేయగల శక్తి నాకు వుంది! కానీ, కాలం ఎప్పుడూ ఒకేలా వుంటుందని భ్రమపడటం కూడా మన పొరపాటు!

అందుకే...ఆనాడు వాడి విషయంలో అంత కఠినంగా ప్రవర్తించాను. నా మాటల వల్ల అభిమానంతో వేరుపడి. అలాగైనా వాస్తవాన్ని, లోకాన్ని అర్థం చేసుకుంటాడనుకున్నానుగానీ, యిలా...యిన్నేళ్ళు తన వునికి తెలియనివ్వకుండా నన్ను శిక్షిస్తాడని అనుకోలేదు!

నిన్నోసార్లు నువ్వు ఈ విషయంలో నాతో పోట్లాట వేసుకునే దానివి. అప్పట్లో, ఆ బాధలో, నీకేం సమాధానం చెప్పలేక విసుక్కునేవాణ్ణి. కోపగించుకునేవాణ్ణి. ఆ తర్వాత 'అసలు విషయం యిది' అని చెప్పి నిన్ను నమ్మించబోయి, వాదన పెంచుకుంటూ, క్రమంగా మానబోతున్న గాయాన్ని మళ్ళీ రేపటం యిష్టంలేక వూరుకున్నాను.

కాముడూ! విలువైన పదిహేనేళ్ళ కాలం వ్యర్థమైపోయినమాట నిజమే! కానీ, యిన్నాళ్ళ ఎడబాటులోని, తీయని బాధని చూస్తుంటే యిప్పుడు అనిపిస్తోంది.

స్నేహం అనేది ఆ క్షణంలో వుత్సాహాన్ని వుత్తేజాన్ని కలిగించి, మరు క్షణంలో చెదిరిపోయే తామరాకుమీది నీటి బొట్టులా క్షణికమైనది కాకుండా, వసివాడి రాలిపోయినా, పూవుకి తావి అబ్బినట్టు వుండాలని!

ఈ యింట్లో అడుగు పెట్టగానే నువ్వు గమనించావో లేదో, అల్లుళ్ళని పరిచయం చేస్తుండగా వాడి కళ్ళలో కదిలిన, ఆనందం, గర్వం...నిజానికి ఆనాడు నేను ఆ బాధ్యత స్వీకరించి వుంటే, యిప్పుడు వున్న ఆనందం తృప్తి వాడికి దక్కేవి కావేమో?"

స్థాణువులా వింటూండిపోయిన కామేశ్వరమ్మకి, 'భర్త మనసు యిదీ' అని తెలియగానే, ఆవిడ కళ్ళు మరింత అశ్రుపూరితాలయ్యాయి.

నిజమే ఆయన కళ్ళలో ఏదో వింత మెరుపు తొణికిసలాడింది. కానీ ఆ మెరుపు కూడా ఎంతోసేపు నిలువలేదు. పాలిపోయిన మొహంతో భర్త చేతుల్ని తన చేతుల్లోకి తీసుకొని...

"ఒరేయ్ వెంకూ! ఈ చివరి క్షణాల్లో నిన్ను చూడాలనే ఆవేదన, ఆరాటంలో పాటు, కొంత నా స్వార్థం కూడా వుందిరా! పెద్ద పిల్లల బాధ్యత అయితే తీర్చుకోగలిగాను. కానీ పసిదాన్నే అన్యాయం చేసి పోతున్నాను. నేను లేనన్న లోటు తప్పించి... బ్యాంక్‌లో దాని భవిష్యత్తు కోసం, పదివేలకి పైగానే ఫిక్సిడ్ చేసాను! అయితే దాని బతుకు బాటలో రాలిపడే ముళ్ళు జాగ్రత్తగా ఏరి పారేసి, దాన్ని సజావుగా జీవిత గమ్యానికి చేర్చే బాధ్యత నీదేరా" అంటూ దీనంగా కంటనీరు పెట్టుకున్నారు. స్నేహంలోని విశ్వాసం యిప్పుడు అర్థమవుతోంది ఆవిడకి.

వెంకటాపుగారు భార్యతో మెల్లిగానే మాట్లాడావని అనుకున్నారు గానీ, ఒక విధమైన వుద్వేగ్రభావంతో...ఆవేశపడిన ఆయన అంతర్యం పక్క గదిలో అంతిమ క్షణాలకి అతి దగ్గరగా వున్న రాజారావుగారికి చెవినపడి ఆయన హృదయాన్ని కదిల్చివేసింది!

ఆనందం, ఆవేదన, ఆత్మీయత, ఆర్ద్రత గుండెల్ని చీల్చుకుంటూ పెల్లుబుకుతున్న స్నేహ మాధుర్యం ఆయన హృదయాన్ని కాలం నడి సముద్రంలో నావలా వూపేశాయి! నోట మాట రాలేదు. ఊపిరి అందటం కూడా కష్టమయింది ఆయనకి.

అతి ప్రయత్నం మీద శూన్యంలోకి రెండు చేతులూ జోడిస్తూ...

"ఒరేయ్ వెంకూ! స్నేహం అంటే నీదేరా! మళ్ళీ జన్మంటూ వుంటే...నిన్నే...నిన్నే...నాకు స్నేహితుడిగా ప్రసాదించమని... భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను... రా..."

ఆయన ఆ ప్రార్థన పూర్తి కానేలేదు.

క్షణంలో రాజారావుగారి ఆత్మ స్వేచ్ఛా విహంగంలా రెక్కలు విదుల్చుకుంది! మరుక్షణమే ఆయన పంచ ప్రాణాలు, ఆ పంచభూతాల్లో లీనమైపోయాయి!